
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 04 ఆగస్టు 2025

# 20 ఇయర్స్ జైలు ప్లానింగ్ అంటే.. హత్యలు చేస్తావా

- అలాంటి ఆలోచనలు మానుకో ప్రకాష్ రెడ్డి.. జాగ్రత్తగా ఉండు
- చరిత్రను వక్రీకరించి రెచ్చగొడుతున్నావ్.. పరిటాల సునీత ఆగ్రహం
- నీలాగా మీ అధినేతకు, మీ ఛానల్ కు విలువలు - విశ్వసనీయతలు లేవు
- మహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా.. జగన్ పై సునీత మండిపాటు



అనంతపురం, ఆగష్టు 3 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు రాప్తాడు వై.సి.పి.పార్టీ మాజీ యమ్.యల్.ఏ.తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పత్రిక సమావేశంలో తెలుపుతూ ఇరువై సంవత్సరాల పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రకాష్ రెడ్డి బహిరంగంగా మాట్లాడుతున్నారంటే.. మళ్లీ హత్యలు చేసేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 20ఏళ్లు జైలులో ఉండాలంటే హత్యలు చేసే వెళ్లాలి.. అలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే మానుకొని జాగ్రత్తగా ఉండు ప్రకాష్ రెడ్డి అంటూ హెచ్చరించారు. మేము నీలాగా ఆలోచిస్తే.. నువ్వు ఇంత స్వేచ్ఛగా మాట్లాడగలుగుతావా అని ప్రశ్నించారు. గతంలో జరిగిన చరిత్రను వక్రీకరిస్తూ... మీ పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతున్నావంటూ మండిపడ్డారు. పరిటాల రవి తన ప్రాంతానికి ఏం చేశారు.. ప్రజలకు ఎలాంటి పరిస్థితుల్లో అండగా నిలిచారన్నది ఎవర్నడిగినా చెబుతారన్నారు. నువ్వు చేసిన పాపాలు పండాయని.. జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మా ప్రభుత్వంలో అంతా చట్ట ప్రకారం ఉంటుంది కాబట్టే.. నీ జైలు బాటకు కాస్త సమయం పడుతోందన్నారు. మేము నీలా అధికారాన్ని అడ్డం పెట్టుకుని.. దౌర్జన్యాలు, దోపిడీలు చేయలేదన్నారు. నన్ను చూసి ప్రజలు, టీడీపీ నాయకులు భయపడటం లేదని.. తప్పు చేసి నీలాగా తప్పించుకుని తిరుగుతున్న వారే భయపడుతున్నారన్నారు. తప్పులు చేసి, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడే వారికి ఎప్పటికీ నేను నా కుమారుడు సింహస్వప్నమేనని.. ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. అది మాకు పరిటాల రవి నుంచి వారసత్వంగా వచ్చిందన్నారు. మేము ఎవర్నైనా బెదిరించి ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. రైతుల గురించి ప్రేమ ఒలకబోస్తున్న నువ్వు ఐదేళ్లలో ఎందుకు పేరూరు ప్రాజెక్టు విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని నిలదీశారు. రాక్రీట్ సంస్థ ద్వారా పేదలు, ప్రభుత్వ సొమ్ము దోపిడీ చేసి.. ఇప్పుడు తగుదనమ్మా అంటూ బయలుదేరావని విమర్శలు చేశారు. ఇప్పటికైనా హత్యా రాజకీయాలు, రెచ్చగొట్టే చర్యలు మానుకుని.. ప్రజలకు ఏం చేసత్తున్నామన్న దానిపై మాట్లాడితే బాగుంటుందని సునీత హితవు పలికారు.

మహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా

మాట్లాడితే విలువలు - విశ్వసనీయత అనే జగన్ రెడ్డి ఒక మహిళా ఎమ్మెల్యేను సభ్య సమాజం తలదించుకునేలా ఒక వ్యక్తి మాట్లాడితే.. అతన్ని పరామర్శించేందుకు నెల్లూరు జిల్లాకు వెళ్లారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని ఎందుకు పరామర్శించేందుకు వెళ్లావో సూటిగా సమాధానం చెప్పగలవా అంటూ నిలదీశారు. పైగా అక్కడికి వెళ్లి నిస్సిగ్గుగా ప్రభుత్వంపై నిందలు వేసిన జగన్ రెడ్డి తీరు చూసిన మహిళలు అసహ్యించుకున్నారన్నారు. మహిళలను గౌరవించలేని వైసీపీ పార్టీని చూసి ప్రజలు చీదరించుకుంటున్నారని.. ఒక్క సారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లి మీద వేసిన కేసులో విజయం సాధించిన వీరుడు లా కనీసం మానవత్వం లేకుండా ప్రచారం చేసుకుంటున్న నీకు విలువలు, విశ్వసనీయత ఉన్నాయా అని నిలదీశారు. సాక్షి పత్రికలో వస్తున్న వార్తలు చూస్తుంటే జనం అసహ్యించుకుంటున్నారని.. ఇది విలువలు గురించి మాట్లాడే భారతి రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు.

బంగారుపాళ్యంలో రైతుల కష్టం మామిడి కాయలు దొంగలించి, తొక్కించిందే చాలక మద్దతు ధర లేక రైతులు పారబోశారంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించినా, ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నా, మద్యం కుంభకోణంలో వైసీపీ నాయకులు అడ్డంగా నోట్ల కట్టలతో దొరికినా, అరాచకాలతో ఐదేళ్లు వైసీపీ నేతలు పేట్రేగిపోయినా ఒక్క రోజైనా మీ పత్రికలో వార్త వచ్చిందా అంటూ నిలదీశారు. అసలు జగన్ రెడ్డి మొదలుకొని ఆ పార్టీకి సంబంధించిన కరపత్రిక సాక్షి వరకు ఆ పార్టీలో వారికి ఎవరికీ విలువలు, విశ్వసనీయత లేవని సునీత అన్నారు...

## అటల్ టింకరింగ్ ప్రయోగశాల ఏర్పాటు

పుట్టపర్తి, ఆగష్టు 3 (అనంత ప్రభ)

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలవైపు అడుగులు వేసేలా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అటల్ టింకరింగ్ ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు. వీటికి ఇంటర్‌నెట్, త్రీడీ ప్రింటర్, రోబోటిక్స్, మెకానిక్ పరిశోధనకు అవసరమైన పరికరాలను సమకూర్చారు. విద్యార్థుల ఆలోచనలకు పదును పెడుతూ దిశానిర్దేశం చేయడానికి శిక్షకులను నియమించారు. ఈ ప్రయోగశాలల ద్వారా సొంత పరిశోధనలే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించే ప్రయోగాల్లో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం విద్యార్థులకు లభిస్తుంది.

కొత్తచెరువు బాలురు, తాడిమర్రి ప్రభుత్వ పాఠశాల, కదిరి, హిందూపురం సోషల్ వెల్ఫేర్ బాలురు, బాలికల కళాశాలలు, సీకేపల్లి, నల్లచెరువు, అమడుగూరు, రామగిరి, ధర్మవరం ఆదర్శ పాఠశాలలు, లేపాక్షి జవహర్ నవోదయ, చిలమత్తూరు బీసీ వెల్ఫేర్, హిందూపురం ప్రైవేటు పాఠశాలలో అటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఏర్పాటు చేశారు. ఒక్కో దానికి పరికరాలకు రూ.10 లక్షలు, నిర్వహణకు రూ.2 లక్షలు మొదటి విడతలో మొత్తం రూ.12 లక్షల చొప్పున మంజూరు చేశారు. రెండో విడతలో మరో రూ.4 లక్షలు అందించారు. జిల్లాలోని 13 ప్రయోగశాలలకు మొత్తం రూ.2.08 కోట్లు వెచ్చించారు.

ఆశించిన ఫలితం శూన్యం

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేసినా ఫలితం శూన్యం. విద్యార్థుల్లో ఉత్సాహం ఉన్నా పర్యవేక్షణ లోపం కారణంగా ప్రోత్సాహం కరవైంది. దీంతో గత ఐదేళ్లుగా శాస్త్ర విజ్ఞాన ప్రదర్శనలకు కనీస స్థాయిలో కూడా ప్రాజెక్టులు వెళ్లకపోవడం గమనార్హం. ప్రైవేటు ఏజెన్సీ ఆధ్వర్యంలో ల్యాబ్‌లకు పరికరాలు మంజూరు చేశారు. అయితే వాటిలో ఏమిచ్చారో తెలియని పరిస్థితి.

## యుద్ధ ప్రాతిపదికన తాగునీటి పైప్ లైన్ మరమ్మతులు

- మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- గ్రామాలకు తాగునీటి సరఫరా పునఃప్రారంభం
- ప్రజలు, వాహనదారులు ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే సునీత



అనంతపురం, ఆగష్టు 3(అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియం వద్ద తాగునీటి పైప్ లైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆర్.డబ్ల్యూఎస్, నేషనల్ హైవే, పోలీసు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది రెండు రోజుల పాటు శ్రమించి ఈ పనులను పూర్తి చేశారు. అనంతపురం రూరల్ పరిధిలోని చియ్యేడు, ఆకుతోటపల్లి, ఎస్కేయూనివర్శిటీ, ఇటుకలపల్లి, చిన్నకుంట, కృష్ణంరెడ్డిపల్లి గ్రామాలకు సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ ద్వారా నీరు సరఫరా అవుతోంది. అయితే ఆర్డీటీ స్టేడియం వద్ద ఈ తాగునీటి పైప్ లైన్ పగిలింది. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను అప్రమత్తం చేశారు. ముందుగా గ్రామస్థులకు తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని సమాచారం అందించారు. వెంటనే అధికార యంత్రాంగాన్ని మొత్తం రంగంలోకి దింపారు. పైప్ లైన్ పనులు భారీ యంత్రాలతో చేయాల్సి ఉండటం.. అందునా బెంగళూరు, చెన్నై హైవేల మార్గం కావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఉంటుందని భావించారు. అందరికీ ముందస్తు సమాచారం అందించి గత నెల 26న అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వారం రోజుల లోపు ట్రాఫిక్ సమస్య లేకుండా మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం 7గంటల నుంచి పనులు ప్రారంభించారు. అనంతపురం నగరం నుంచి పంగల్ రోడ్డు వైపు, పంగల్ రోడ్డు నుంచి అనంతపురం నగరం వైపు వాహనాలు రాకుండా ట్రాఫిక్ మళ్లించారు. వాహనాలన్నీ రాప్తాడు మీదుగా అనంతపురం వచ్చేలా చూశారు. శనివారం సాయంత్రం 7గంటల నుంచి తెల్లవారుజామున 2గంటల లోపు ఒక దశ మరమ్మతులను పూర్తి చేశారు. అప్పటి నుంచి కృష్ణంరెడ్డి పల్లి, చియ్యేడుకు నీరు పంపింగ్ ప్రారంభించారు. ఆ తర్వాత మరమ్మతులను ఆపకుండా కొనసాగిస్తూ.. ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు పూర్తి చేశారు. అప్పుడు ఆకుతోటపల్లి, చిన్నపల్లి, ఎస్కేయూనివర్శిటీకి, ఇటుకలపల్లికి నీరు పంపింగ్ ప్రారంభించారు. ఈ పనులను రెండు రోజుల పాటు ఎమ్మెల్యే పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం స్వయంగా అక్కడికి వెళ్లి పైప్ లైన్ ను పరిశీలించారు. అన్ని గ్రామాలకు నీరు సక్రమంగా సరఫరా అవుతోందా లేదా అన్నది ఆరా తీశారు. భవిష్యత్ లో పైప్ లైన్ భద్రత గురించి అధికారులను ఆరా తీశారు. మరోసారి ఇలాంటివి జరగకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడ ఇబ్బంది వచ్చే అవకాశం ఉందని తెలిసినా.. ముందస్తుగానే పనులు చేపట్టాలన్నారు. రెండు రోజుల పాటు ప్రజలకు, వాహనదారులకు కొంత వరకు అసౌకర్యం ఏర్పడిందని.. మరమ్మతు పనుల దృష్ట్యా వారు కూడా అర్థం చేసుకోవాలని కోరారు..

## లావణ్య ఆసుపత్రి సీజ్



అనంతపురం, ఆగష్టు 3 (అనంత ప్రభ)

అనంతపురం పట్టణం లోని రామచంద్రనగర్ లో డాక్టర్ లావణ్యమరియు డాక్టర్ రమణా నాయక్ నిర్వహిస్తున్న లావణ్య హాస్పిటల్ నందు ఈ రోజు ఉదయం బుక్కరాయసముద్రం మండలం చదల్లా గ్రామానికి చెందిన రాధిక (34 )సంవత్సరాల వయసు కలిగిన మహిళ శస్త్రచికిత్స కోసం చేరినట్టు ఐతే శస్త్ర చికిత్స అనంతరం అధిక రక్తస్రావం కావడంతో ఆమె షాక్ కు గురి ఐ ఆసుపత్రిలో మరణించినట్టు ప్రాథమిక విచారణ లో తెలిసినట్టు సమాచారం ఐతే మరణించిన మహిళ కుటుంబానికి చెందిన బంధువులు ఆమె మృతదేహాన్ని అక్కడే ఉంచి మరణానికి శస్త్ర చికిత్స చేసిన వైద్యుడు నిర్లక్ష్యం కారణంగానే ఆమె మృతి చెందిందని ఆసుపత్రి ముందే ధర్నా చేయడం జరిగింది .ఈ ఘటనకు సంబంధించి విషయం తెలిసిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జ్ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ తన సిబ్బందితో కలిసి ప్రాథమిక విచారణ జరిపి తక్షణ చర్య గా ఆసుపత్రిని సీజ్ చేసినట్లు తెలిపారు, అలాగే ఈ ఘటన పై పూర్తి విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రమాదంలో గాయపడిన టీడీపీ కార్యకర్తకు లక్ష రూపాయల తక్షణ సాయం అందించిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, ఆగష్టు 3 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం యర్రంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మనోహర్ భార్య గంగ బైక్ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కావడంతో మేజర్ సర్జరీలు చేయాలని వైద్యులు సూచించడంతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి దృష్టికి విషయం తెలియగా వెను వెంటనే బాధితులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని, టీడీపీ కార్యకర్తకు కష్టం వస్తే అండగా ఉండి సాయం చేస్తామని చెప్పి వెంటనే బాధితులకు తన స్వంత నిధులు లక్ష రూపాయలు అందజేశారు. అలాగే వైద్యులతో మాట్లాడి బాధితురాలికి వైద్య సేవలు ఆపకుండా మెరుగైన వైద్యం అందించాలని మేజర్ సర్జరీకి అవసరమైన మొత్తాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి ఎల్వోసీ తీసుకువస్తామని భరోసా ఇచ్చారు..లి

## శింగనమల మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జన్మదిన వేడుకలు



శింగనమల, ఆగష్టు 3 (అనంత ప్రభ)

శింగనమల మండల కేంద్రంలో ఆత్మ రామస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జన్మదినం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరి సమక్షంలో కేక్ కటింగ్ చేసిన తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సింగనమల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు అందజేసి వారి సమస్యను పరిష్కరించి ప్రజా పరిపాలన అందిస్తున్నటువంటి ఎమ్మెల్యే బండా శ్రావణి శ్రీ ఆయురారోగ్యాలతో జీవించాలని తెలుగుదేశం కార్యకర్తలు, నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జన్మదిన వేడుకలు



శింగనమల, ఆగష్టు 3 (అనంత ప్రభ)

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు భారీ కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు ప్రజా సేవకురాలు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే శ్రావణి గారు సుఖ సంతోషాలతో ఉండాలని మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ ,సింగల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ ,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ ,పసుపుల శ్రీరామ్ రెడ్డి,జి సి బాబు, కాయల రమణ తదితరులు పాల్గొన్నారు

## వివాహా కార్యక్రమానికి హాజరైన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



అనంతపురం, ఆగష్టు 3(అనంత ప్రభ)

అనంతపురం పట్టణానికి చెందిన బుల్లె శివబాల కుమారుడు అభితేజ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కనగానపల్లి మండలం తగరకుంట గ్రామానికి చెందిన వెంకటరెడ్డి కుమార్తె సింధు వివాహానికి హాజరై నూతన వధూవ-రులను ఆశీర్వధించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాలుగోన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి.. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న పోలీసులు

పుట్టపర్తి, ఆగష్టు 3 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు...

జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు ఈరోజు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## స్పీడు బ్రేకర్లు వేయించిన టిడిపి నాయకులు

యాడికి, ఆగష్టు 3(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని లాలెప్ప కాలనీలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక కాలనీవాసులు గత సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా లాలెప్ప కాలనీలో టిడిపి నాయకులు మరియు జెసి అభిమానులు పర్యటించినప్పుడు కాలనీవాసులు వారికి తెలుపగా, స్పందించిన జెసి అభిమాని విశ్వనాథ్ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు వారంలోపే కాలనీలోని ప్రధాన రహదారికి మూడు చోట్ల స్పీడ్ బ్రేకర్లు వేయించడం జరిగింది. కాలనీ వాసులు శ్రీధర్, కిషోర్, గురు, విజయ్, నాగేంద్ర తదితరులు మాట్లాడుతూ ఈ రహదారి గుండా పాఠశాలకు వెళ్ళు విద్యార్థులకు, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళు రోగులకు మరియు చిన్న పిల్లలు మోటారు వాహనాల ప్రమాదాలకు గురి



అవుతుండేవారని, ఈ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం వలన టిడిపి నాయకులకు, జెసి అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విశ్వనాథ్, తిరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, వెలిగండ్ల ఆదినారాయణ, మా-యకుంట్ల నారాయణస్వామి, కూనా వెంకటస్వామి, పోల రామాంజనేయులు, పూల తోట రవి, తిరు, శివకోటి, గన్నే రమేష్, రహంతుల్లా, సుభాన్, చంద్ర, చాంద్ భాషా, ఫైబర్ చందు తదితరులు పాల్గొన్నారు

## విద్యా స్వేచ్ఛను హరించే జీవోను రద్దు చేయాలి
## బి జిల్లా విద్యార్థి భాగం ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి

కూడేరు, ఆగష్టు 3(అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ మంత్రి మొన్న మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించినప్పుడు విద్య హక్కును ఆరించే జీవో టిడిపి కార్యకర్తలు పార్టీ మీటింగ్ లో గుర్తుకు రాలేదాని జిల్లా విద్యార్థి సంఘం విభాగం ఉపాధ్యక్షుడు మంజునాథరెడ్డి అన్నారు. ఇలాంటి జీవోలు వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో 28వ తేదీ నుండి 30 వ తేదీ వరకు హాస్టల్ బాట కార్యక్రమం ద్వారా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని. పాఠశాలలో విద్యార్థులు అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నిటిని వైయస్సార్ విద్యార్థి భాగం ఎక్కడ బయటపడుతుందోనని భయంతోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఇటువంటి చెత్త జీవోలను తీసుకుని వస్తున్నారని కూటమి ప్రభుత్వం



ఇటువంటి జీవో ల ను తీసుకుని వస్తున్నారని ఇటువంటి జీవోలను వెంటనే రద్దు చేయాలని వై-యస్సార్ విద్యార్థి విభాగం విద్యార్థుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఎండ కడుతూనే ఉంటుందని వైఎస్ఆర్ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి హెచ్చరించారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన ధర్మతేజ



అనంతపురం, ఆగష్టు 3(అనంత ప్రభ)

అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి శుభాకార్యాల్లో పాల్గొని ఆశీర్వాదాలు అందజేసిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు, మండల టీడీపీ నాయకులు...

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు



కళ్యాణదుర్గం, ఆగష్టు 3(అనంత ప్రభ)

కళ్యాణదుర్గం అనంతపురం జిల్లా శెట్టూరు మండలం కరిడిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు తుమాటి జయన్న, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్ట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు లక్ష్మణమూర్తి ఆహ్వానం మేరకు శ్రీనివాస కళ్యాణమంటపంలో జరిగిన అనిల్ కుమార్ వెడ్స్ అనూషల వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, టీడీపీ సీనియర్ నాయకులు...









# ఆముదం నూనెతో ఆరోగ్య ప్రయోజనాలు

పూర్వ కాలంలో ఆముదం నూనెను ఎక్కువగా వాడేవారు, కావున మన ఇంట్లో పెద్దల జుట్టు దృఢంగా బలంగా పొడువుగా ఉండేది.

ఆముదం నూనె జుట్టు పెరగడానికి చాలా చక్కగా పనిచేస్తుంది ఈ ఆముదం నూనె వారానికి మూడు సార్లు జుట్టుకి పెట్టుకోవడం వలన జుట్టు బాగా పెరిగి చుంద్రు లేకుండా ఉండటానికి ఉపయోగపడుతుంది.

ఆముదం నూనె జుట్టుకి ఎలా పెట్టుకోవలో తెలుసుకుందాం.

ఆముదం నూనె జుట్టుకి పెట్టుకునేటప్పుడు కొబ్బరి నూనె కూడా కలిపి తీసుకోవాలి. కొబ్బరి ఆయిల్ లో విటమిన్ ఎ మరియు విటమిన్ కె లు కూడా ఉంటాయి.

అయితే ఆముదం నూనె 1 స్పూన్ తీసుకుంటే కొబ్బరి నూనె 2 స్పూన్స్ తీసుకోవాలి ఆముదం నూనె జీగాటగా ఉండటం వలన కొబ్బరి నూనె కలపడం మంచిది.

కొబ్బరి నూనె కాకుండా వేరే ఏ ఇతర నూనె అయిన పెట్టుకోవచ్చు. ఆముదం నూనె మరియు కొబ్బరి నూనె (జుట్టుకి వాడే ఇతర నూనెలు) ఈ రెండు రకాల నూనెలను తీసుకొని బాగా కలిపి జుట్టుకు అంటే తలకు పెట్టాలి, జుట్టు మొదటి బాగానికి అందేలా నూనె పెట్టాలి.

జుట్టుకు నూనె పెట్టిన తరువాత ఐదు నుండి పది నిమిషాల పాటు మర్దన చేయాలి. ఇలా చేయడం వలన తల బాగంలో రక్త ప్రసరణ బాగా జరిగి జుట్టు పెరగడానికి చక్కగా సహాయపడుతుంది

**ఆముదం నూనె ఉపయోగాలు**

ఆముదం నూనె వాడితే చాలా సమస్యలుకు పరిష్కారం దొరుకుతుంది.

సాధారణంగా నులిపురుగు మరియు మలబద్ధకం నివారణ కోసం ఆముదం నూనె ఎక్కువగా వాడుతారు. అయితే నాలుగు స్పూన్స్ కొబ్బరి నూనె తీసుకొని 2 స్పూన్స్ ఆముదం నూనె కలిపి మెత్తని వస్త్రాన్ని అందులో ముంచి పొట్ట మీద రాత్రి అంతా అలాగే ఉంచాలి. ఇలా చేయడం వలన ఉదయం వరకు నులి పురుగులు చనిపోతాయి.

ఆముదం నూనె కీళ్ల నొప్పులు తగ్గడానికి మంచి ఔషదంలాగా పని చేస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్న చోట ఆముదం నూనెతో మర్దన చేయాలి. ఆముదం నూనెలో ముంచిన వస్త్రాన్ని నొప్పి ఉన్న చోట ప్లాస్టిక్ కవర్ తో కట్టాలి ఇలా ఒక గంట సేపు ఉంచాలి, ఆ తరువాత ఆ ప్రదేశంలో వేడినీటితో లేదా వేడి వస్తువుని పెట్టి కొద్దిసేపు మర్దన చేయాలి.



ఆముదం నూనె ముఖానికి కూడా పెట్టవచ్చు, ఎండ వల్ల కమిలిపోయి నల్లగా అయిన చర్మం మళ్ళీ మామూలుగా అవ్వాలి అంటే ఆముదం నూనె పూతలాగా పూసి ఒక గంట తరువాత కడగాలి.

ఆముదం నూనె చర్మ సౌందర్యానికి అద్భుత ఔషదం అని చెప్పవచ్చు, ఆముదం నూనెను చర్మం పైన పూతలాగా పూయాలి ఇలా చేయడం వలన చర్మం బిగుతుగా అవ్వడమే కాకుండా ముడతలు కూడా తగ్గుతాయి. ఆముదం చర్మం అడుగున ఉండే కొల్లజెన్ ఉత్పత్తిని పెంచుతుంది.

# ఎండాకాలంలో వ్యాయామం చేస్తున్నారా? ఈ జాగ్రత్తలు పాటించండి



వర్కవుట్స్

కాలంతో సంబంధం లేకుండా క్రమం తప్పకుండా చేయాల్సిందే. చలికాలమైనా, ఎండాకాలమైనా శరీరానికి ఎప్పుడూ తగిన శ్రమ కల్పించినప్పుడే ఆరోగ్యంగా ఉంటాం. అయితే చాలా మంది చలికాలం రాగానే జిమ్‌లకు వెళ్లడం ప్రారంభిస్తారు, కండలు పెంచాలని వర్కవుట్స్ చేసేస్తుంటారు, ఉదయమే లేచి బ్యాడ్మింటన్ లాంటివి ఆడుతుంటారు. అయితే చలికాలంలో కండలు పెంచాలనుకునే వారు జిమ్ లకు వెళ్తే.. ఎండాకాలంలో బరువు తగ్గాలనుకునే వారు జిమ్‌లకు వెళ్తారని అనుకుంటారు. ఏది ఏమైనా మీరు సమ్మర్ లో వ్యాయామాలు చేయాలనుకుంటే మాత్రం తప్పకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా ఔట్ డోర్ వర్కవుట్స్ చేసే వారు తప్పనిసరిగా కొన్ని నియమాలు పాటించాలి. అప్పుడే అన్ని రకాలుగా వ్యాయామం సాఫీగా సాగిపోతుంది. వేసవికాలంలో వ్యాయామం చేయాలనుకుంటే ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, ఎలాంటి నియమాలు పాటిస్తే సమ్మర్‌లో వర్కవుట్స్ సాఫీగా ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. సరైన దుస్తులు ఎంచుకోవాలి: సరైన దుస్తులు ఎంచుకోవాలి: ఎండాకాలంలో చెమట ఎక్కువగా వస్తుంది. అందుకే వీలైనంత సౌకర్యంగా ఉండే దుస్తులు ధరించాలి. కాటన్ దుస్తులు అయితే చెమటను పీల్చుకుంటాయి. చాలా మంది కాటన్ దుస్తులు వేసుకోవాలని చెబుతుంటారు. అయితే కాటన్ దుస్తులు చెమటను పీల్చుకుని బరువుగా మారతాయి. అందుకే వదులుగా ఉండే దుస్తులు ధరించి ఎప్పటికప్పుడు చెమటను తుడుచుకోవాలి. శరీరంలో 50–70 శాతం నీరు ఉంటుంది. వేసవిలో శరీరం సరిగ్గా పని చేయడానికి నీరు చాలా అవసరం. శరీరం నుండి వ్యర్థాలు చెమట, మూత్రం రూపంలో బయటకు వెళ్లిపోతుంది. అలా శరీరంలో నీరు తగ్గుతుంది. దానిని భర్తీ చేయకపోతే డీహైడ్రేషన్ కు గురవుతాం. అలా కావొద్దంటే రోజూ తగినంత నీరు తాగాలి. చేసే పనిని బట్టి నీరు తాగుతుండాలి. వ్యాయామం చేసేటప్పుడు కూడా మధ్య మధ్యలో నీరు తాగుతుండాలి. వికారం, వాంతులు, మూత్రపిండ వైఫల్యం వంటి డీహైడ్రేషన్ యొక్క కొన్ని తీవ్రమైన ప్రభావాలను నివారించడానికి ఇది సాయం చేస్తుంది. పగలు నిద్రపోతున్నారా? పగటి పూట ఖచ్చితంగా ఎందుకు నిద్రపోకూడదు? పగటి నిద్రతో శరీరానికి భయకరమైన నష్టం...పగలు నిద్రపోతున్నారా? పగటి పూట ఖచ్చితంగా ఎందుకు నిద్రపోకూడదు? పగటి నిద్రతో శరీరానికి భయకరమైన నష్టం□.. శరీరం చెప్పేది వినాలి: శరీరం చెప్పేది వినాలి:



ఎండాకాలం చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎండ వేడిమిని తట్టుకోవడం కొంత మందికి చాలా కష్టంగా ఉంటుంది. మీరు వ్యాయామం చేస్తున్నప్పుడైనా శరీరం చూపించే కొన్ని సూచనలను చాలా జాగ్రత్తగా గమనించాలి. విపరీతమైన దాహం, వికారం, తిమ్మిర్లు, నోరు పొడిబారడం లాంటి సంకేతాలు కనిపిస్తే వెంటనే వర్కవుట్స్ ఆపేసి చల్లని ప్రదేశంలో కాసేపు సేదతీరాలి. నిమ్మరసం, గ్లూకోజ్ వాటర్ లాంటివి తాగిన తర్వాత తిరిగి తేలికపాటి వర్కవుట్స్ చేయవచ్చు.

# చర్మం కాంతివంతం చేసే శెనగపిండి ఫేస్ ప్యాక్



శెనగపిండి ఫేస్ ప్యాక్ ఇది మచ్చలు, మొటిమలు, ఎండ వల్ల నల్లగా మారిన చర్మాన్ని మరియు అనేక చర్మ సమస్యలతో పోరాడుతుంది

శెనగపిండి ఫేస్ ప్యాక్ గురించి చెప్పాలంటే చర్మ సమస్యలను తగ్గించే అద్భుతమైన ఔషధం అని చెప్పవచ్చు శనగపిండిలో సహజంగా మొటిమలను తొలగించే కొన్ని లక్షణాలు ఉన్నాయి మరియు శతాబ్దాలుగా చర్మ సౌందర్యానికి భారతదేశంలో దీనిని మనం ఉపయోగిస్తున్నాము.

శనగపిండిలో ఉండే జింక్ ముఖంపై వచ్చే మొటిమలు కారణమయ్యే ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది మరియు అదనపు జిడ్డు (సెబమ్) ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది ఎర్రబడిన చర్మాన్ని తగ్గించి మీ చర్మం నీ అందంగా కాంతివంతంగా చేస్తుంది శెనగపిండి ఫేస్ ప్యాక్

### శెనగపిండి ఫేస్ ప్యాక్ ప్రయోజనాలు

శనగపిండిలో ఆల్కలైజింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు చర్మ సమతుల్యతను కాపాడుతుంది.
చర్మం లోపల ఉండే దుమ్ము మరియు విష పదార్థాలను తొలగిస్తుంది.
ముఖం నుండి అదనపు జిడ్డు తొలగిస్తుంది.
చర్మంపై తేమను సక్రమంగా ఉంచుతుంది.
చర్మాన్ని మృదువుగా చేస్తుంది.
ఇది చర్మ నలుపు ని తగ్గిస్తుంది.
చర్మానికి ప్రకాశవంతమైన అందాన్ని ఇస్తుంది.
ఇది అవాంఛిత జుట్టును తొలగించడంలో సహాయపడుతుంది.

శెనగపిండి ఫేస్ ప్యాక్
కలబంద మరియు శెనగపిండి ఫేస్ ప్యాక్

### కావాల్సినవి

1 టీస్పూన్ శెనగపిండి
1 టీస్పూన్ కలబంద గుజ్జు

### మీరు ఏమి చేయాలి

ముందుగా 1 స్పూన్ శెనగపిండి మరియు కలబంద గుజ్జును తీసుకుని వాటిని మెత్తని పేస్ట్ వచ్చేవరకూ రెండింటినీ బాగా కలపండి. వచ్చిన మిశ్రమాన్ని మీ మొహానికి ఫేస్ ప్యాక్ లాగా రాసుకుని 10–15 నిమిషాలు అలాగే ఉంచండి. చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.

మీరు దీన్ని ఎంత తరచుగా చేయాలి
వారానికి రెండుసార్లు లేదా మూడుసార్లు చేయండి